క్లుప్తంగా

3వ వార్డులో ఇంటింటి ప్రచారం



తెనాలిఅర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ వార్డులో వైఎస్సార్‌సీపీ 3వ వార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసి ఈవీఎంలపై ఓటు వేసే విధానాన్ని తెలియచేశారు. అందరూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థికి సంబంధిచిన ఈవీఎంలపై ఉన్న 1వ నెంబర్‌పై రెండు ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయండి



తెనాలి అర్బన్: వైఎస్సార్‌సీపీ విజయానికి అందరూ కృషి చేయాలని 1వ వార్డు కౌన్సిలర్ గెడ్డేటి సురేంద్ర కోరారు. 32వ వార్డు ఇందిరా యానాది కాలనీలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉన్న పార్టీ తమదేనని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేశారని గుర్తుచేశారు. ప్రజలందరూ ప్రభుత్వం పట్ల కృతజ్ఞత తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి, నాయకులు మట్లపూడి రాజేశ్వరరావు, దావులూరి విజయ్, ఎ.తిరుమలరావు, కె.రాజు, సీతాలు, కె.ఆశీర్వాదం, నాగరాజు, మల్లేశ్వరరావు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

తెనాలి అసెంబ్లీ అభ్యర్థి శివకుమార్ సతీమణి పుష్ప



తెనాలి అర్బన్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప కోరారు. 31వ వార్డు కొనేరు బజార్‌లో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమం తెలియచేసి కరపత్రాలు పంపిణీ చేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దల రమేష్, రాశి శ్రీనివాసరావు, కోగంటి యశ్వంత్, జి.ఎస్.ఆర్, నాగసరపు కృష్ణ, డి.బాబు, ప్రతాప్, కాలా కిట్టు, ముజాహిద్, గణేష్, రాజా, అహ్మద్, విజయ్‌రాజు, భూపతి, నాగూర్, పల్లె శ్యామ్‌ల్, వినోద్, బ్లెస్సీ, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తెనాలిలో ఎస్టీ సంఘ నాయకుల ప్రచారం



తెనాలి అర్బన్: వైఎస్సార్‌సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య, తెనాలి అసెంబ్లీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధులు గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అయితానగర్, యానాదికాలనీ, చినరావూరు, తేలప్రోలు, గురవయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్టీల అభ్యున్నతికి సీఎం జగన్ ఎంతో కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య, గిరిజన విభాగం నాయకులు కొమరగిరి సూరిబాబు, ఏలూఇర సునీల్, పాట్లూరి అశోక్, పాట్లూరి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నెహ్రూనగర్: ఓటు మన ప్రాథమిక హక్కు అని, ఓటు వేయడం కనీస బాధ్యత అని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు రూరల్ ఏరియా కో ఆర్డినేటర్ వడ్డే రవితేజ పేర్కొన్నారు. గురువారం ఓబుల్‌నాయుడుపాలెం, డంపింగ్ యార్డు, అంబేడ్కర్ కాలనీలో ఉన్న వేస్ట్ పిక్కర్స్‌కు స్వేచ్ఛగా ఓటు వేద్దాం, సమర్థులను ఎన్నుకుందాం అనే అంశంపై అవగాహన కల్పించారు.

శివకుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు

తెనాలి: రూరల్ మండలం నందివెలుగు గ్రామంలోని ఇమ్మానుయేల్ ప్రార్థనా మందిరాన్ని గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి అసెంబ్లీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సందర్శించారు. రెవరండ్ ఎ.భానుప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గెలుపును కాంక్షిస్తూ ఉదయం నుండి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో దైవసేవకులు తరలి వచ్చారు. భానుప్రసాద్ సహా దైవసేవకులందరూ శివకుమార్ కు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎమ్మెల్యేగా అయిదేళ్లపాటు తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి, పేద, మధ్యతరగతి వర్గాలకు సంక్షేమాన్ని అందించిన శివకుమార్ కృషిని అందరూ కొనియాడారు. రాబోయే రోజుల్లో ఏసుక్రీస్తు



ప్రార్థన చేస్తున్న వై.ఎస్.విమలమ్మ



హాజరైన దైవసేవకులు.. (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

ఆశీస్సులతో మరోసారి తెనాలి ఎమ్మెల్యేగా విజయం సాధించాలంటూ పాస్టర్లు అందరూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. నందివెలుగు సర్పంచ్ ధూళిపాళ్ల పవన్ కుమార్, పాస్టర్ డి రమేష్, యం భర్నబాసు, బిషప్ కె సుధీర్ కుమార్, కొల్లిపర పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయపాల్, పి ఐజాక్, కె అబ్రహం, బిషప్ ప్రవర్ధనవర్మ, బిషప్ సువర్ణరాజు, రజనీ కాంత్, దేవరపల్లి ఏసురత్నం, ఆనందన్న, పల్లె శ్యామ్యూల్, తెనాలి నియోజకవర్గ పరిధిలోని దైవసేవకులు పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న వైఎస్ విమలమ్మ : ఇమ్మానుయేల్ ప్రార్థనా మందిరంలో జరిగిన ప్రార్థనల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మేనత్త, డాక్టర్ వై.ఎస్ రాజశేఖరరెడ్డి సోదరి వై.ఎస్ విమలమ్మ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఎమ్మెల్యే శివకుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రార్థన చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి

తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక

అత్తోట యాదవపాలెం (కొల్లిపర): ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తెనాలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ని గెలిపించడం వల్ల నియోజకవర్గం, గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెనాలి మునిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. మండలంలోని అత్తోట గ్రామ శివారు యాదవపాలెంలో గురువారం గ్రామ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలు, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ సీఎం జగన్ మళ్ళీ పాలన కొనసాగిస్తే అర్హులందరికి సంక్షేమ పథకాలు ఎప్పటి లాగానే ఇంటి వద్దకే అందుతాయన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక

సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్, ఎంపీ అభ్యర్థిగా కిలారి వెంకటరోశయ్య విజయానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు , బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింలకు మేలు చేసేది జగనన్న ప్రభుత్వమే

మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్

తెనాలి: ముస్లిం, మైనారిటీలకు ఎంతో అండగా నిలిచిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అభ్యర్థించారు. 'హర్ దిల్‌మే వైఎస్సార్' ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 13, 14 వార్డుల్లోని ముస్లిం, మైనారిటీల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమికి అధికారమిస్తే ముస్లిం, మైనారిటీలకు రిజర్వేషన్లు తొలగిస్తారని



ఎన్నికల ప్రచారంలో ఖలేదా నసీమ్, మైనారిటీ నేతలు

హెచ్చరించారు.పార్టీ ముస్లిం, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడు జేబీ జిలాని, మైనారిటీ నాయకులు గోల్డ్ రహిమా, జిలాని బాషా, షరీఫా, సాదిక్, బాజి, షేక్ గౌస్, మౌలాలి, మీరావలి, ఖలీల్, ఇమాం, పఠాన్, బడేబాబు, నేవీ సుభాని, టిక్ బాల, రబ్బురాజ్, మహబు జాని, మమ్మిద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రతి ఒక్కరికీ మేలు

ఎన్నికల ప్రచారంలో అన్నాబత్తుని సత్యనారాయణ

తెనాలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణ చౌదరి అన్నారు. రూరల్ మండల గ్రామం సంగంజాగర్లమూడిలో నాలుగో రోజు గురువారం సాయంత్రం ఆయన పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారికి గత ఐదేళ్లలో అందించిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ప్రజలతో మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో గత 58 నెలల్లో 99 శాతం అమలు చేసి రాజకీయాలంటే ప్రజలకు విశ్వసనీయత నెలకొల్పారన్నారు. కరోనా సమయంలో దేశంలో పలు రాష్ట్రాలు ఆర్థిక భారంతో సతమతమయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా చర్యలు చేపట్టారన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా పాలనను అందించారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి తన తండ్రి అన్నాబత్తుని శివకుమార్‌ను, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కె. భాస్కర్, రెడ్డి శ్రీను, నాగమోతు నాగేశ్వరరావు, యన్నం సుబ్బయ్య, పాలడుగు సాంబశివరావు, కె. శివరామిరెడ్డి, కె. గోపాలరెడ్డి, దేవిరెడ్డి పూర్ణయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న సత్యనారాయణ చౌదరి, పార్టీ నేతలు

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడు షేక్ జిలాని (జేబీ జిలాని), షేక్ జిలాని బాషా, గోల్డ్ రహిమా ఆధ్వర్యంలో స్థానిక 14, 23, 25 వార్డులకు చెందిన పలువురు గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీలో చేరారు. గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి షేక్ రఫీ, షేక్ మన్సూర్, శ్రీలం శ్రీనివాస్, శంకర్ నాయక్, వారి మిత్రబృందం దాదాపు వందమంది పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శివకుమార్ వీరికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారంతా తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శివకుమార్, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వెల్లడించారు.

శివకుమార్ గెలుపు కోసం ఆర్యవైశ్య నేతల ప్రచారం

తెనాలి: గత అయిదేళ్లుగా వ్యాపార వర్గాలతో సానుకూల ధోరణితో వ్యవహరించి, ఆర్యవైశ్యుల్లో పేదలకు సంక్షేమ పథకాలు, ఈబీసీ నేస్తం, ఇళ్లస్థలాల పంపిణీతో సహకరించిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను మరోసారి గెలిపించుకోవాలని పట్టణ ఆర్యవైశ్య నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అన్నాబత్తుని శివకుమార్ ను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే శివకుమార్ గెలుపును కాంక్షిస్తూ, ఆర్యవైశ్య నాయకులు గురువారం స్థానిక మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. సాయంత్రం గాడిబావి సెంటరు నుండి ఆరంభించి, ప్రతిషాపుకు వెళ్లి వైఎస్ఆర్‌సీపీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య నాయకుల ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, దేసు శ్రీనివాసరావు, మద్దాళి శేషాచలం, వుప్పల వరదరాజులు మాట్లాడారు. ఆర్యవైశ్యులంటే అన్నాబత్తుని శివకుమార్ కు ఎంతో గౌరవం, అభిమానం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో కొల్లా గురునాధ గుప్తా, భాస్కరుని శ్రీనివాసరావు, భాస్కరుని లక్ష్మీ నారాయణ, పొత్తూరి రాఘవ, చుంటూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెరగాలి

గుంటూరు ఎడ్యుకేషన్: సార్వత్రిక ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలని లెట్స్ ఓట్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కే మాలకొండయ్య పేర్కొన్నారు. లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యం చాటుతూ గురువారం బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి 12 కే సైక్లింగ్ నిర్వహించారు.

ఓటును ప్రజలు అమ్ముకోవద్దు

తెనాలి: స్థానిక రామలింగేశ్వరపేటలోని విమానం మేడ ఎదురుగా ఉన్నప్రజా ఉద్యమాల నిర్మాణ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొని 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టాలి-ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి' అంటూ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సామాన్య ప్రజలు, అణగారిన వర్గాల ప్రజలు ఎన్నికల్లో పోటీ చేయాలంటే సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలు కొంత మంది పెత్తందార్లు, బడాబాబుల సొత్తుగా మారిందని, ఈ విధానాన్ని అడ్డుకోవాలని కోరారు. సామాన్యులు, అణగారిన వర్గాల ప్రజలు చట్టసభల్లో అడుగు పెట్టాలంటే ఎన్నికల్లో డబ్బు ప్రవాహాన్ని నిర్మూలించాలని సూచించారు. అలా జరగాలంటే ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు హక్కుని వినియోగించాలని కోరారు. డబ్బులు తీసుకోకుండా ఓటు వేయడం ద్వారానే ఎన్నికలను ప్రజస్వామ్యాన్ని రక్షించుకోగలమని అన్నారు.జై భారత్ జాతీయ కార్యదర్శి లోకనాథ్, ప్రజా ఉద్యమాల ఐక్య సంఘటన నాయకులు శివప్రసాద్, సామాజిక కార్యకర్త నందూరి నారాయణ రావు, జై భారత్ భారత్ ముస్లిం రివల్యూషనరి కో కన్వీనర్ ఖదిజ్జాసి రెహమాన్, జై భారత్ జస్ట్ ఓట్ రాష్ట్ర కార్యదర్శి మీసాల రాము, ఒంగోల్ జిల్లా కన్వీనర్ సాలార్, తిరుపతి జిల్లా చీఫ్ కన్వీనర్ విజయ్ కుమార్, ప్రజా ఉద్యమాల ఐక్య సంఘటన నాయకులు రావూరి శివ కష్ణ, స్థానిక సభ్యులు జి ప్రసాద్, వి శ్రీనివాస్, టీ శ్రీనివాసులు, జి ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరించిన సామాజిక కార్యకర్తలు

మంచిని చూసి జగనన్నను ఆశీర్వదించండి

మున్నంగి ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు అఖిల్ గణేష్

మున్నంగి(కొల్లిపర): వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఈ ఐదేళ్లలో ప్రతీ ఇంటికీ చేసిన మంచిని చూసి సీఎం జగనన్నకు ఓటు వేసి మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని అఖిల్‌గణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రం మున్నంగి గ్రామంలో ఎస్టీ, బీసీ కాలనీలో స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకమై ఓట్లు అభ్యర్థించారు. తన తండ్రి అన్నాబత్తుని శివకుమార్‌ని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య ను కూడా గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ని సీఎం చేయడానికి రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆరిగచంద్రారెడ్డి , కళ్ళం వెంకటప్పారెడ్డి, సర్పంచ్ వేమూరి ధీనమ్మ, ఎంపీటీసీ చోడగిరి రామయ్య, ఆళ్ళ మల్లారెడ్డి, ఆళ్ళ వెంకటరెడ్డి, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, వేమూరి కిషోర్ బాబు, లంకిరెడ్డి మురళీరెడ్డి, ఆరిగ అరున్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల పచారం చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు అఖిల్ గణేష్

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన నేత రాజేష్


తెనాలి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కూటమి పార్టీల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో గురువారం పట్టణ 15వ వార్డులో జనసేన పార్టీకి మంచి షాక్ తగిలింది. ఆ వార్డుకు చెందిన కాపు నాయకుడు, జనసేన నేత చెన్నా రాజేష్ (కోమలి రాజేష్) తన మిత్రబృందంతో సహా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ నేతలు గెడ్డేటి సురేంద్ర, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. స్థానిక గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ వీరికి పార్టీ కండువాలను కప్పి స్వాగతం పలికారు. అనంతరం పార్టీలో చేరినవారు గజమాలతో శివకుమార్, సురేంద్ర, రాజేష్‌ను సత్కరించారు. పార్టీలో చేరినవారిలో మస్తాన్‌వలి, షేక్ సలీమ్, కంద నాని, షేక్ మాజియిద్, కె.నాని, టి.గోపి, గోలి సాయి, నీలా ప్రసాద్, నీలా తారక్, నీలా సత్య, సాయి చైతన్య, బండి కార్తీకి, షేక్ ఉస్మాన్ ఉన్నారు. పార్టీ నాయకులు పార్టీ నేతలు మద్దాళి శేషాచలం, బొమ్ము నాగిరెడ్డి, జూపల్లి వంశీ, అక్కిదాసు కిరణ్, గుంటూరు గోపి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శివకుమార్‌కు గజమాలతో సత్కారం

16 నుంచి కొలంకపురి నాటక కళాపరిషత్ నాటికల పోటీలు

కొలకలూరు(తెనాలి): కొలంకపురి నాటక కళాపరిషత్, కొలకలూరు, వైకే నాటక కళాపరిషత్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో దశమ ఆహ్వాన నాటికల పోటీలు ఈనెల 16వ తేదీనుంచి రూరల్ మండల గ్రామం కొలకలూరులో నిర్వహించనున్నారు. నాలుగురోజులపాటు జరిగే ఈ ఆహ్వాన నాటికల పోటీలను తొలిరోజున సాయంత్రం 6.45 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తారు. కళాంజలి, హైదరాబాద్ వారి 'రైతేరాజు', ఉషోదయా కళానికేతన్, కట్రపాడు వారి 'విముక్తి' నాటికలను ప్రదర్శిస్తారు. వైఎస్‌కేఎన్ స్వామి అధ్యక్షతన జరిగే ప్రారంభసభలో కరణం సురేష్ జ్ఞాపకార్థం ఏటా ప్రదానం చేస్తున్న సవ్యసాచి అవార్డును ఏలూరుకు చెందిన రంగస్థల నటుడు, దర్శకుడు ఎండీ ఖాజావలికి ప్రదానం చేస్తారు. రెండోరోజైన 17న మిత్రా క్రియేషన్స్, నరసరావుపేట సమాజంచే 'నోట్ దిస్ పాయింట్', శ్రీకృష్ణా తెలుగు థియేటర్ ఆర్ట్స్, న్యూఢిల్లీ వారి 'మళ్లీ కలిసి జీవిద్దాం' నాటికలను ప్రదర్శిస్తారు. స్వర్గీయ డీఎస్ దీక్షిత్ స్మారక పురస్కారంతో గుంటూరుకు చెందిన రంగస్థల నటుడు, దర్శకుడు ఎన్.రవీంద్రారెడ్డిని సత్కరిస్తారు. 18న అభినయ ఆర్ట్స్, గుంటూరు వారి 'ఇంద్రప్రస్థం', గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ వారి 'మూల్యం', కళానికేతన్, వీరన్నపాలెం వారి 'రాజుగారి గోచీ' నాటికలను ప్రదర్శిస్తారు. వైకే నాగేశ్వరరావు స్మారక పురస్కారాన్ని రాయప్రోలు భగవాన్‌కు, జీఎల్ఎన్ మూర్తి స్మారక పురస్కారాన్ని బీఎల్ నారాయణకు ప్రదానం చేస్తారు. చివరి రోజైన 19న బహుమతి ప్రదానోత్సవంలో గోపరాజు వెంకట శివరామ సుబ్రహ్మణ్యశర్మ జీవిత సాఫల్య పురస్కారాన్ని సత్తెనపల్లికి చెందిన ప్రముఖ నటుడు, దర్శకుడు నూతలపాటి సాంబయ్యకు ప్రదానం చేస్తారు. ప్రత్యేక ప్రదర్శనగా శ్రీసాయి ఆర్ట్స్, కొలకలూరి వారి 'కౌసల్యా సుప్రజా రామా'నాటిక ఉంటుందని కొలంకపురి నాటక కళాపరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ రంగస్థల, సినీనటుడు గోపరాజు రమణ తెలిపారు.



గోపరాజు రమణ

ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

లక్ష్మీపురం: ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో గురువారం 'ప్రశ్నార్ధకంగా మారిన ప్లాస్టిక్‌లపై పోరు' అంశంపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమనేత పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను అంతం చేసి భవిష్యత్తును కాపాడుకునే విషయంలో కొత్త అంతర్జాతీయ ఒడంబడిక నిమిత్తం గత వారం కెనడాలోని ఒట్టావాలో జరిగిన 192 దేశాల ప్రతినిధుల సమావేశంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

చకచకా రోడ్ల నిర్మాణం

- దశాబ్దాలుగా పాలకులు పట్టించుకోని రోడ్లు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిర్మాణం
- నాలుగు గ్రామాల ప్రజలకు తీరిన కష్టాలు

తెనాలి రూరల్: నియోజకవర్గంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పనులను ప్రారంభించి ముగించింది. ఏళ్ల తరబడి కనీసం రోడ్డు నిర్మాణం జరుగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా గత పాలకులకు వారి కష్టాలేవీ పట్టలేదు. అన్నాబత్తుని శివకుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందాక ఇటువంటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఇందులో ప్రధానంగా తెనాలి మండలంలోని మేజర్ పంచాయతీల్లో ఒకటైన అంగలకుదురు ఒకటి. ఆది నుండి టీడీపీకి అనుకూలం. టీడీపీకి అనుకూలంగా ఉండే సామాజికవర్గందే ఇక్కడ ఆధిపత్యం. ఎన్నికల సందర్భంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఈ గ్రామం మెజార్టీ తెచ్చిపెడుతుందనడంలో అతిశయోక్తి లేదు. అయినా అటు టీడీపీ అధికారంలో ఉన్నా గ్రామం ఆశించిన స్థాయిలో అభివద్ధికి నోచుకోలేదు. ప్రస్తుత అధికార వైఎస్సార్‌సీపీకి అనుకూలం కాకున్నా అంగలకుదురు గ్రామం, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పారదర్శక పాలనలో అభివద్ధి పథంలో దూసుకెళుతోంది. అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాలుగా పరుగులు పెడుతున్నాయి. 35 ఏళ్లుగా ఎవరికీ పట్టని అంగలకుదురు నుండి కోపల్లె గుడివాడ వరకు అంగలకుదురు-కొలకలూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు ప్రక్షాళన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే సాధ్యపడింది. రూ. రెండు కోట్లతో ఈ రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు చేయించి నిర్మించారు. ఈ ఆర్గంలో అంగలకుదురు, కోపల్లె, గుడివాడ, కొలకలూరు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అంగలకుదరు సెంటరు నుండి రైల్వే స్టేషన్ వరకు జెడ్పీ హైస్కూలు మీదుగా సీసీ రోడ్డు 2022లో నిర్మాణం పూర్తి చేశారు. ఈ మార్గంలో అత్యధికంగా టీడీపీ అనుకూల వర్గం ఉన్నా, స్థానకుల ఇబ్బందిని గమనించిన శివకుమార్ ప్రత్యేక చొరవ చూపి సీసీ రోడ్డు వేయించారు. దీనితో పాటు మరో రూ. 50 లక్షలతో అంగలకుదురు-కొలకలూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుండి అంగలకుదురు పల్లెకు వెళ్లే రోడ్డును నిర్మించారు. గ్రామాల పర్యటనకు వెళ్లినప్పుడు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్డు సమస్యలతో పాటు తాను స్వయంగా గుర్తించి రోడ్డు పనులను ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించి పూర్తి చేయించారు.



అంగలకుదురులో ప్రధాన సెంటరు నుండి నిర్మించిన సీసీ రోడ్డు



రూ. రెండు కోట్లతో నిర్మించిన అంగలకుదురు నుండి కోపల్లె గుడివాడ వెళ్లే రోడ్డు